

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - April 2018*



**Honbl.Governor ESL Narasimhan of AP visiting Gvmc City Command Control center.**

## జివియంసి స్మార్ట్ సిటీ ఆపరేషన్ సెంటర్ సందర్శించిన ఉమ్మడి రాష్ట్రగవర్నర్ దంపతులు ఇ.యస్.ఎల్ నరశింహన్

- సిటీ ఆపరేషన్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణ గురించి వివరించిన కమిషనర్
- ఎక్సలెంట్, వెరిగుడ్ అని కితాబిచ్చిన గవర్నర్
- పూర్తి స్థాయిలో సిటీ ఆపరేషన్ సెంటర్ వినియోగించండి

జివియంసి స్మార్ట్‌సిటీ ఆపరేషన్ సెంటర్‌ను ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ దంపతులు ఇ.యస్.ఎల్ నరశింహన్ శనివారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత స్మార్ట్‌సిటీకి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు చెందిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ సిటీ ఆపరేషన్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణ, ప్రజలకు అందించేసేవల గురించి గవర్నర్ దంపతులకు కూలంకషంగా వివరించారు. సిటీ లెవెల్‌లో అందించే సేవలు, రాష్ట్రస్థాయిలో అందించే సేవలగురించి కమిషనర్ వివరించారు. సిటీ స్థాయిలో జివియంసి, పోలీసు, ఏపియస్ఆర్.టి.సి యుటిలిటీస్ మరియు అదర్ డిపార్ట్‌మెంట్స్ కు సంబంధించిన సేవలను గురించి వివరించారు. అదేవిదంగా రాష్ట్రస్థాయిలో సి.డి.యం.ఏ, రియల్ టైం గవర్నెన్స్, ఏ.పి స్టేట్ ఫైబర్ లిమిటెడ్ ద్వారా అందిస్తున్న, అంజేయనున్న సేవల వివరాలను తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలు, పరిపాలన ద్వారా అందించే సేవలలో భాగంగా వాయుక్వాలిటీ, డిజాస్టర్ అండ్ ఎమర్జన్సీ, పబ్లిక్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. నగరంలో 2500 సి.సి కెమెరాలు ఏర్పాటు, ప్రముఖమైన 50 ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస సిస్టం, స్మార్ట్ పోల్ మల్టీ యుటిలిటీ, 1.50 లక్షల ఎల్.ఇ.డి లైట్లు, 50 చోట్ల ఎన్విరాన్‌మెంటల్ సెన్సార్లు, సిటిజెన్ సర్వీసులు, ప్రజల ఫిర్యాదులు, సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్, ఇ-గవర్నెన్స్ మాడ్యూల్స్, రెయిన్‌ఫాల్, పవర్ కన్సర్వేషన్ అంశాలను గురించిన ఏర్పాట్ల గురించి సోదాహరణంగా పవర్‌పాయింట్ తరహాలో వివరించారు.

అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆకళింపు చేసుకొన్న గవర్నర్, కమిషనర్ హరినారాయణన్‌ను ఎక్సలెంట్, వెరీగుడ్ అని అభినందించారు. సర్వీసులన్నీ ప్రతి రోజు నిర్వహిస్తున్నారాఅని గవర్నర్ ప్రశ్నించగా కొన్నింటిని మాత్రమే ప్రతి రోజు నిర్వహిస్తున్నామని, మిగతావాటిని త్వరలో వినియోగంలోకి తెచ్చి స్మార్ట్‌సిటీకి స్మార్ట్ సేవలు అందించడానికి కార్యాచరణ రూపొందించినట్లు కమిషనర్ వివరించారు.

పర్యటనలో ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన, అదనపు కమిషనర్ (జనరల్) జివివియస మూర్తి, సకలారెడ్డి, జాయింట్ సి.పి దాడి సత్యనారాయణ, డిసిపి శేముషి బాజ్‌పేయి, ఏసిపి అన్నెపు నరశింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలవరకు త్రాగునీటి సరఫరాలో లోపం ఉండదు

- కమిషనర్ హరినారాయణన్

- ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వండి- ప్రభుత్వవిప్ గణబాబు
- కొండవాలు ప్రాంతాలకు త్రాగునీటిసరఫరాలో లోపం లేకుండా చూడండి
  - వెలగపూడి రామక్రిష్ణబాబు, అందరు శాసనసభ్యులు
- ఇంజనీరింగ్ పనుల నిర్వహణ భేష్ - వి.గణేష్‌కుమార్
- ధర్మానగర్ సమస్య పరిష్కరించండి - పి.విష్ణుకుమార్ రాజు
- స్మశాన వాటికలలో కనీససదుపాయలు కల్పించండి
  - బండారు సత్యనారాయణమూర్తి
- త్రాగునీటి సరఫరాను స్పెసిఫిక్‌టైం లో నిర్వహించండి
  - పల్లా శ్రీనివాసరావు గాజువాక
- ముడసర్లోవ జలాశయం పూడికలు తొలగించండి - వెలగపూడి రామక్రిష్ణబాబు

జివియంసి పరిధిలో జూన్ నెల వరకు త్రాగునీటి సరఫరాకు లోపం లేదని కమిషనర్ హరినారాయణన్ స్పష్టం చేశారు. కాన్ఫరెన్స్ హాలులో స్థానిక శాసనసభ్యులతో అభివృద్ధిత్రాగునీరు, విద్య, వైద్యం, ఇంజనీరింగ్ పనులను గురించి బుధవారం వివరించారు. ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్ నాయుడు(గణబాబు) మాట్లాడుతూ ఫిర్యాదులు పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని పేర్కొనగా ప్రాధాన్యతనిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అందరు శాసనసభ్యులు కొండవాలు ప్రాంతాలకు త్రాగునీటిసరఫరా లోపం లేకుండా చూడాలని కోరగా అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు కమిషనర్ వివరించారు. ఇంజనీరింగ్ పనుల నిర్వహణ బాగున్నట్లు అందరు శాసనసభ్యులు కితాబిచ్చారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు ధర్మానగర్, వెండర్స్ జోన్ గురించి పేర్కొనగా చర్యలు తీసుకొంటామని సిసిపి విద్యుల్లతను ఆదేశించారు. పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి స్మశాన వాటికలలో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా తన నియోజకవర్గంలో పింఛన్లు, యస్.హెచ్.జిల లింకేజీ జాబితాలను అందజేయడం లేదనిపేర్కొనగా ఎందుకు అందజేయలేదో ఏపిడిలను వివరణ కోరాలని కమిషనర్ యుసిడి పిడి డి.శ్రీనివాసన్‌ను ఆదేశించారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ త్రాగునీటి సరఫరాను స్పెసిఫిక్ టైంలో నిర్వహించాలని కోరగా సాంకేతికంగా సాధ్యం కానందున వంతు వారీగా విడుదల చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.ముడసర్లోవ జలాశయం పూడికలను తొలగించాలని విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు కోరారు. మార్కెట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ కోరగా పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

జివియంసి అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యతనిస్తున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడడంతోటాటు, డ్రెయిన్లు, కాలువల నిర్వహణ, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు.

సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, చీఫ్ ఇంజనీర్ ఎన&.దుర్గాప్రసాద్, చీఫ్ సిటీప్లానర్ విద్యుల్లత, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, డి.సి.ఆర్ సోమన్నారాయణ, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యుజిడి లైన్లు ఏర్పాటుచేసి మరింత పరిశుభ్రతకు దోహదపడండి

**- కమిషనర్ హరినారాయణన్**

- అన్ని కాలువలలో తరచూ పూడిక తొలగించండి
- ఓపెన్ పాయింట్స్ లేకుండా చూసుకోవాలి
- ఇంటింటి నుండి చెత్తను సేకరించండి
- త్రాగునీటి పరిశుభ్రతను పరిశీలించిన కమిషనర్
- మెకానిక్స్ టార్పాలిన్స్ వాడడం ద్వారా పరిశుభ్రత
- ప్రతి ఒక్క షాపు వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలి
- డ్రెయిన్స్ వెడల్పు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- నగర స్వచ్ఛత- సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వాలి

జివియంసి 30వ వార్డు అల్లిపురం, నేరెళ్ళకోనేరు లలో యుజిడి లైన్లకు ప్రతిపాదించి మరింత పరిశుభ్రతకు దోహదపడాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటన సందర్భంగా 30వ వార్డులో గురువారం ఆయన పర్యటించి పలుసూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిదంగా అన్ని కాలువలలో తరచు పూడికతోలగించడం ద్వారా పరిశుభ్రతకు తోడ్పడాలని కోరారు. వార్డులలో ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడాలని, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణకు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. తదుపరి త్రాగునీటి పరిశుభ్రతను పరిశీలించారు. ప్రతి షాపువద్ద డస్ట్‌బిన్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. మెకానిక్ షెడ్స్ వద్ద టార్పాలిన్స్ వాడడం ద్వారా రహదారులు, పుట్‌పాత్‌లు పాడవకుండా ఉండేలా చూడాలని కోరారు. నూతనంగా మరమ్మత్తులు, వెడల్పు చేస్తున్న డ్రెయిన్లను సక్రమంగా రూపొందించాలని పేర్కొన్నారు. ప్రజలు, కాలనీవాసులు, మరింత చైతన్యవంతమై పరిశుభ్రతకు దోహదపడేలా చూడాలని కోరారు. నగరస్వచ్ఛత, సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు.

## ఎటువంటి లోపం లేకుండా కార్యక్రమాలు నిర్వహించండి

**- కమిషనర్ హరినారాయణన్**

చందనోత్సవం సందర్భంగా పారిశుధ్యం, త్రాగునీటిసరఫరా లో ఎటువంటి లోపం లేకుండా నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా ఆరవజోన్ సింహాచలక్షేత్రం, పరిసరాలలో మంగళవారం ఆయన పర్యటించి పలుసూచనలు చేశారు. టాయిలెట్లను మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని పరిసరాలను ఎప్పటికప్పుడు మరింత శుభ్రపరచాలని సూచించారు. అవసరమైతే మొబైల్ టాయిలెట్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సత్యనారాయణ, ఏ.యం.ఓ.హెచ్. డా.జ్యోతి, ఇ.ఇ రాజరావు, యస్.జయరాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటిసరఫరా కోసం డయల్-ఏ-ట్యాంకర్ సేవలు వినియోగించుకోవాలి

- కమిషనర్ హరినారాయణన్

టోల్ ఫ్రీ నెంబర్ -1800-4250-0009
ల్యాండ్ లైన్ నెంబర్ -2569335
- 2762876

· జివిఎంసి పరిధిలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టు నిమిత్తం డయల్-ఏ-ట్యాంకర్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రజలు ఫోన్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ -1800-4250-0009 ల్యాండ్ లైన్ నెంబర్ -2569335 మరియు 2762876 లకు ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఫోన్ ద్వారా ట్యాంకర్ బుక్ చేసుకోవాలని, ట్యాంకరును వినియోగదారుని ఇంటికి దగ్గరలోనున్న ట్యాంకర్ ఫిల్లింగ్ ప్రదేశం నుండి పంపిస్తారని పేర్కొన్నారు. ట్యాంకర్ వచ్చినపుడు తగిన రుసుంను ట్యాంకర్ డ్రయివర్‌కు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. వేసవిలో ప్రతి రోజు 24 గంటలు ట్యాంకర్ బుక్ చేసుకోనే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.

## జివియంసిలో నీటి సరఫరా ఫిర్యాదులకు అధికారులు, సిబ్బందిని సంప్రదించండి

- కమిషనర్ హరినారాయణన్

జివియంసికి చెందిన ఒకటవ వార్డు నుండి 28 వార్డులకు చెందిన నీటిసరఫరా ఫిర్యాదులను కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.మహేష్ మొబైల్ నెంబర్: 9951532875, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ యం.ప్రసాద్ మొబైల్ 9912349454, మరియు ఒకటి నుండి ఆరవ వార్డు వరకు అసిస్టెంట్ ఇంజనీర్ యం.సత్యనారాయణ మొబైల్ 7729995948 నంబర్‌కు సంప్రదించాలని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7,8 వార్డులకు ఏ.ఇ డి.మనోహర్ 8187896447 9 నుండి 14వ వార్డు వరకు ఏ.ఇలు కె.శ్రీనివాస్ 9618155111 మరియు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297 15వ వార్డుకు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297 16,17,18 వార్డులకు ఏ.ఇ డి.మనోహర్ 8187896447, 19వ వార్డు నుండి 28వ వార్డు వరకు ఏ.ఇ ఎన్ వెంకటేశ్వరరావు 9912349447, ఫోన్ చేసి త్రాగునీటి సమస్య గురించి తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. 29వ వార్డు నుండి 49వ వార్డు వరకు కార్యనిర్వాహక ఇంజనీర్ బి.కేశవరెడ్డి 7729995692 ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.శ్రీనివాసరావు, 9948078507 పర్యవేక్షిస్తారు. 29,30,31 వార్డులకు ఏ.ఇ వి.సత్యనారాయాణ ఫోన్ నెంబర్ 9948525297, 32,33 వార్డులకు ఏ.ఇ. కె.శ్రీనివాస్ 9618155111, ఆర్యస్ఆర్ గణపతి 9848055126 35,36,37 వార్డులకు ఆర&.యస్.ఆర్ గణపతి 9848055126 - 38వ వార్డు నుండి 43వ వార్డు వరకు ఏ.ఇ పి.గణేష్ 7382286367, 44వ వార్డుకు ఏ.ఇ వి.సత్యనారాయణ 9948525297, 45వ వార్డునుండి 53వ వార్డు వరకు ఏ.ఇ కె.అప్పారావు 9848497464, 54వ వార్డు స్టీల్‌ప్లాంట్, 55,56,57 వార్డులకు ఏ.ఇ టి.రాజు కుమార్ రెడ్డి, 9848497465, 58వ వార్డు ఏ.ఇ సి.హెచ్ మోహన్‌కుమార్ 9849429796, 60,61,62 వార్డులకు ఏ.ఇ కె.అప్పారావు 9848497464, 63,64,65 వార్డులకు ఏ.ఇ సి.హెచ్ మోహన్‌కుమార్ 9849429796, 66,67,68 వార్డులకు (జి.ఇ.ఏ) అర్చనామేరి 8187896438, 69,70,71,72వార్డులకు ఏ.ఇ పి.కేదార్‌నాధ్ 9948525282 లను సంప్రదించాలి. అనకాపల్లికి ఏ.ఇ జి.కనకరాజు 9948525284, భీమిలికి ఏ.ఇ ఇ ఈశ్వరరావు 9912199288 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలి. పర్యవేక్షక ఇంజనీర్ జి.వి.పల్లంరాజు 9912349473 కార్యనిర్వాహక ఇంజనీర్ ఏ.మహేష్ 9951532875, కె.రాజారావు 9951532876 ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునని ఆ ప్రకటనలో కోరారు.

## ప్రకృతి వైపరీత్యాల సమయంలో తోటివారకి ఆదుకోడానికి ధైర్యం చెప్పడానికి శిక్షణ దోహదం

**- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి**

**- యు.ఎన్.డి.పి, జివియంసి సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల శిక్షణ**

**- ప్రకృతి వైపరీత్యాల సమయంలో సాటివారికి సహాయపడడం ధైర్యాన్ని నింపడానికి శిక్షణ**

**- నిమ్ హాన్స్ స్పెషలిస్ట్ బృందం శిక్షణ ఉపయోగకరం**

**- శిక్షణ ఎంతో ఉపయోగకరం - రెండవ దశ శిక్షణనివ్వండి**

ప్రకృతి వైపరీత్యాల సమయంలో తోటివారికి ఆదుకోడానికి, ధైర్యం చెప్పడానికి శిక్షణ దోహదపడుతుందని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి పేర్కొన్నారు. యు.ఎన్.డి.పి, జివియంసి సంయుక్తంగా ట్రైనింగ్ ఆఫ్ ట్రెయినర్స్ ఆన్ సైకో సోషల్ కేర్ ఎట్ డిజాస్టర్స్ పై మూడవ జోనల్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన మూడురోజుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. కార్యక్రమాన్ని నిమ్‌హాన్స్ స్పెషలిస్ట్ శిక్షకుడు డా.జయకుమార్ బృందం 35 మందికి మూడురోజులు పాటు నిర్వహించిన శిక్షణ ఎంతో ప్రయోజనకరమైనదిగా పేర్కొన్నారు. శిక్షణ పొందిన వారు మరికొందరికి శిక్షణ నివ్వడం ద్వారా మరింత మందికి సహకరించడానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. నిమ్‌హాన్స్ స్పెషలిస్ట్ ( National Institute of Mental Health & Nuero Sciences) డా.జయకుమార్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ నివ్వడం, శిక్షణ పొందిన వారి సేవలను వినియోగించుకోడానికి వారు ముందుకు రావడం పట్ల హర్షం ప్రకటించారు.

సమావేశంలో విశ్రాంత డి.యం.అండ్ హెచ్ ఓ డా.రామారావు, డా.శారద, డా.మల్లిక, తదితరులు ప్రసంగించారు. పి.ప్రసాద్, యం.సంగీత, క్రాంతికిరణ్, హెచ్.పి.సి.ఎల్ సీనియర్ మేనేజర్ తదితరులు శిక్షణ ఎంతో ఉపయోగకరమని, ప్రకృతివిపత్తుల సమయంలో తోటివారికి సహకరించడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. యు.ఎన్.డి.పి ప్రతినిధి రాజమణి శ్రీనివాస్, యుసిడి డిప్యూటి ప్రాజెక్టు మేనేజర్ బి.వి.రమణ, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్ తదితరులు హాజరైనారు.

 

***<u>Gvmc Commissioner Sri M Harinarayanan preparing action plan with other Officials on prevention of Plastic and Thermocols.</u>***

## గెడ్డలు డ్రైయిన్లలో పూడిక లేకుండా సమగ్ర కార్యచరణ రూపొందించండి

**- కమిషనర్ హరినారాయణన్**

- 42వ వార్డులో పర్యటించిన కమిషనర్
- ఎర్రిగెడ్డ, గంగులగెడ్డ, ఆశపువానిపాలెంలలో పర్యటన
- ప్లాస్టిక్, థర్మాకోల్‌తో పూడుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించండి
- మురుగు వెళ్ళేలా గ్రేటింగ్ ఏర్పాటు చేయండి
- 42,43 తదితర వార్డులలో పరిశీలన
- తారకరామ ఎన్‌క్లేవ్ మురుగు కాలువల సందర్శన
- పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలతో వస్తే మంజూరు

## ప్రాజెక్ట్ మెనేజిమెంట్ యూనిట్‌కు అవుట్ సోర్సింగ్‌లో పోస్టులు భర్తీకి దరఖాస్తుల అహ్వానం
### - కమిషనర్ హరినారాయణన్

- అక్టోబరు 2, 2019 నాటికి యస్.బి.యం ఏక్టివిటీస్ బలోపేతం
- నూతన మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ లక్ష్యం
- 3 పోస్టులు ఒక ఎన్విరాన్‌మెంట్ ఎక్స్‌పరెర్ట్, ఒక ఐ.ఇ.సి ఎక్స్‌పెర్ట్, ఒక డేటా ఎంట్రీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు
- ఏప్రిల్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- వివరాలకు జివియంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెల్త్ మొబైల్ 9848308823

స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద శాశ్వత ప్రాజెక్టు మేనేజిమెంట్ యూనిట్‌ను బలోపేతం చేయడానికి మూడు పోస్టులను భర్తీ చేయనున్నట్లు కమిషనర్ హరినరాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 2, 2019 నాటికి స్వచ్ఛ భారత్ మిషన్‌యాక్టివిటీని బలోపేతం చేయడానికి పోస్టుల భర్తీ చేపట్టినట్లు వివరించారు. నూతన మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ లక్ష్యంగా ఒక ఎన్విరాన్‌మెంటల్ ఎక్స్‌పెర్ట్, ఒక ఐ.ఇ.సిఎక్స్‌పెర్ట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు జివియంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెల్త్, మొబైల్ నెంబర్ 9848308823/9848308823 కి ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

అవుట్ సోర్సింగ్‌లో ఒక సంవత్సర కాలానికి టీం లీడర్ (సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ ఎక్స్‌పెర్ట్) ఒక పోస్టు అర్హతలు సివిల్ ఇంజనీరీ విత్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్/ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ కలిగి ఉండి కనీసం 10 సంవత్సరాల అనిభవం కలిగి ఉండాలి. ఒక ఐ.ఇ.సి ఎక్స్‌పెర్ట్ పోస్ట్ (ఇన్ఫర్‌మేషన్, ఎడ్యూకేషన్ కమ్యూనికేషన్) ఎక్స్‌పెర్ట్ కమ్యూనికేషన్ లో డిగ్రీ / సోషల్ వర్క్/సోషియాలజీ/ ఎన్విరాన్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఒకటి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 30వ తేదీలోగా పై ఫోన్ నెంబర్‌కు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## శివాజి పార్కును మరింత అందంగా, ఆకర్షణీయంగా ఆహ్లాదంగా తీర్చిదిద్దండి

– కమీషనర్ హరినారాయణన్

- దశలవారీగా మరిన్ని సదుపాయాలు
- టాయిలెట్స్, త్రాగునీరు సరఫరాకు ప్రాధాన్యత
- పిల్లల ప్లే ఎక్విప్‌మెంట్‌ను పెంచండి
- ఓపెన్‌జిమ్, వాకింగ్ ట్రాక్‌లపై వాకర్స్ అభినందన
- వాటర్ హార్వేస్టింగ్ ద్వారా భూగర్భజలాల స్థిరీకరణ
- పార్కు, పార్కు పరిసరాలు, పార్కు ముఖద్వారం ఆకర్షణీయంగా ఉండేటట్లు చూడండి
- పార్కులో చెత్త, హుద్‌హుద్ ఆనవాళ్ళ మొద్దులు తొలగించండి
- సైనేజి, లైటింగ్ ఏర్పాటు చేయండి
- ఖాళీ స్థలాలలో నీడనిచ్చే మొక్కలను పెంచండి
- ఫౌంటేన్ చుట్టూ, ఆంఫీ థియేటర్‌లను వినియోగించండి
- అవసరమైన చోట పెయింటింగ్ చేయించండి
- పార్కులో వారాంతంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించండి
- పార్కును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి.
- పార్కు అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలి

## ఏప్రిల్ 29 ఆదివారం అన్ని సౌకర్యం, మీ సేవా కేంద్రాలు తెరిచి వుంచబడును

### కమిషనర్ హరినారాయణన్

### 30వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించండి-5 శాతం రాయితీ పొందండి

జీవీఎంసీ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ కార్యాలయములలోని సౌకర్యం, మీ సేవా కేంద్రాలు తెరిచి వుంటాయని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఏక మొత్తం ఆస్తిపన్ను ఒకటి మరియు రెండవ ఆర్థిక సంవత్సరములకు ఏప్రిల్ 30వ తేదీ సోమవారం లోగా చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఏప్రిల్ 30లోగా డిమాండ్ నోటీస్/ బిల్లు పంపిణీతో సంబంధం లేకుండా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని ఒక ప్రకటనలో తెలిపారు. కావున జీవీఎంసీ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.

## రామక్రిష్ణ రైతుబజార్ పనులను వేగవంతం చేయండి

- కమిషనర్ హరినారాయణన్

- కాలువ పనులను సత్వరం పూర్తి చేయండి
- చెత్త బదిలీ కేంద్రంలో చెత్త లేకుండా చూడండి
- 26, 29 వార్డులలో పర్యటన
- పరిశుభ్రతకు భంగం కలిగించే వారికి జరిమానా విధించండి
- 75 అడుగుల రోడ్ పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకోండి
- రోడ్ మార్జిన్లను మరింత పరిశుభ్రంగా నిర్వహించండి
- అంకితభావం, శ్రద్ధతో పారిశుధ్యం నిర్వహించండి

రామక్రిష్ణ రైతుబజార్ పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరినారాయణ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం యం.యస్.ఎఫ్-1, 26వ వార్డు, 29 వార్డులలో పర్యటించి పలు సూచనలు చేశారు. యం.యస్.ఎఫ్ -1(చెత్త బదిలీ కేంద్రం) ను పరిశీలించి ఏ రోజు చెత్తను ఆ రోజే తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలుత హాజరు పట్టీని పరిశిలించారు. వాహనాల స్టేటస్‌ను అడిగి తెలుసుకొన్నారు. కార్మికులు అంకతభావంతో, ప్రత్యేక శ్రద్ధతో పనులు నిర్వర్తించడం ద్వారా స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని కోరారు. వర్షాకాలం వస్తున్నందున కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. రోడ్ మార్జిన్లు, మద్యం దుకాణాల పక్కన చెత్త, బహిరంగంగా పోగులుండడాన్ని పరిశీలించి బార్ యజమానులకు జరిమాన విధించాలని పేర్కొన్నారు. సీహార్స్ జంక్షన్, 75 అడుగుల రోడ్డును పరిశీలించారు. 75 అడుగుల రోడ్ మార్జిన్లలో చెత్త, వాహనాల ఇంజన్లు, పడవేసి ఉండడంతో తక్షణం వాటిని తొలగించాలని పేర్కొన్నారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, ఇఇలు గణేష్‌కుమార్, డిఇ సత్యనారాయణ, వెంకటరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలి

- అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) టి.సకలారెడ్డి

జివియంసికి చెందిన ఉద్యోగులు విశ్రాంత జీవితం హాయిగా, ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) టి.సకలారెడ్డి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో రిటైర్‌మెంట్ అవుతున్న అకౌంట్స్ ఆఫీసర్ బి.రాజేశ్వరరావు , ట్యాక్సుకలెక్టర్ జోగ ప్రసాద్, మజ్దూర్ పి రామక్రిష్ణ పట్నాయక్, పి.హెచ్ వర్కర్లు కె రాము, వి సత్యవతి లను ఆయన సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సర్వీసులో ఎంతో ఉత్తమ సేవలందించి రిటైరవుతున్నందుకు అభినందించారు.

కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, ఆరవ జోనల్ కమిషనర్ సత్యనారాయణ తదితరులు ఉద్యోగుల సేవలను కొనియాడారు. గుర్తింపు యూనియన్ ప్రతినిధి ఆనందరావు, అధ్యక్షతవహించారు. ఎల్ భాస్కరరావు, బాబురావు, శాలివాహన, అప్పలనాయుడు పాల్గొన్నారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in